

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

ఆదివారం 26 అక్టోబర్ 2025 3 పేజీలు

సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి

పొరపాట్లు లేకుండా

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలి

## - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలతో స్పెషల్ ఇంటె న్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ, 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారీగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 (మిగతా 2లో)









జైతాపూర్‌లో అట్టహాసంగా

# ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలు

## - లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు చేయించిన ఎమ్మెల్యే, కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఇళ్లను బోధన్ శాసన సభ్యులు పి. సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం అట్టహాసంగా ప్రారంభోత్సవాలు చేశారు. ప్రభుత్వ తోడ్పాటుతో ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులను అభినందిస్తూ, వారిచే గృహ ప్రవేశాలు చేయించారు. తమ సొంతింటి కలను సాకారం చేసిన ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మిగతా లబ్ధిదారులు కూడా త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని, అన్ని విధాలుగా సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సూచించారు. పేదలకు అన్ని సదుపాయాలతో కూడిన సొంత ఇల్లు కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల నిధులు అందిస్తోందని అన్నారు. అంతేకాకుండా లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక సరఫరా చేయిస్తున్నామని, ఐ.కె.పి, మెప్మా ద్వారా విరివిరిగా రుణాలు మంజూరు చేయిస్తున్నారని గుర్తు చేశారు. ఈ తోడ్పాటును అందిపుచ్చుకుని తన నియోజకవర్గంలోని జైతాపూర్ గ్రామంలో పది మంది లబ్ధిదారులు (మిగతా 2లో)

# అకాల వర్షంతో... తడిసిన ధాన్యం

## - రైతుల ఆవేదనలు

**సూర్య రెంజల్**



అకాల వర్షంతో రైతుల బ్రతుకులు ఆగమయ్యాయి అంటూ రైతన్నలు కన్నీరు పెడుతూ ఆవేదనను వ్యక్తం చేశారు. శనివారం రెంజల్ మండలంలో దుపల్లి, రెంజల్, సాటపూర్, కునేపల్లి, బాగేపల్లి, కళ్యాపూర్‌తో ఆయా గ్రామాలలో ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చి కోత కోసి ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించేందుకై వరి ధాన్యాన్ని ఆరబెట్టితే ప్రకృతి వైపరీత్యంతో అకాల వర్షంతో వరి ధాన్యం తడిసి ముద్ద కావడంతో రైతులు కన్నీరు పర్వంతమయ్యారు. కోత కోసిన నుండి వడ్లను కొనుగోలు కేంద్రాల వద్ద రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం అకాల వర్షంతో తడిసి ముద్ద కావడంతో రైతులు బిక్కుబిక్కుమంటూ కన్నీరు పెడుతూ ఆవేదనకు గురయ్యారు. తడిసిపోయిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం, అధికారులు స్పందించి ఎటువంటి ఆంక్షలు పెట్టకుండా కొనుగోలు చేయాలంటూ రైతులు కోరుతున్నారు.



అథ్లెటిక్స్ గోల్డ్ మెడల్ విజేతలను సన్మానించిన

# జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**



జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన కామారెడ్డి జిల్లా క్రీడాకారులను శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "కామారెడ్డి జిల్లాకు మీరు తెచ్చిన గౌరవం ప్రశంసనీయమైనది. ఇదే ఉత్సాహం, కృషి, పట్టుదలతో ముందుకు సాగి, జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ(మిగతా 2లో)

# ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవాలి

## - ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

**సూర్య బాన్సువాడరూరల్**

ఆరోగ్యకరమైన జీవనానికి అవసరమైన పౌష్టికాహారం గురించి ప్రతి ఇంట్లో అవగాహన కల్పించడమే పోషణ మాసం కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బాన్సువాడ పట్టణ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఒక కుటుంబం ఆరోగ్యంగా ముందుకు సాగాలంటే మహిళల పాత్ర ఎంతో కీలకమని, మహిళలు, గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో పోషకాహారం ప్రాముఖ్యత చాలా ఉందని తెలిపారు. అంగన్వాడీ సిబ్బంది పోషకాహారంపై



అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాల రాజ్, సిడిపిఓ సౌభాగ్య, బాన్సువాడ, బీర్కూర్, నసురుల్లాబాద్, జుక్కల్, పిట్లం, నిజాంసాగర్ మండలాల అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# పొరపాట్లు లేకుండా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలి

*(మొదటి పేజీ తరువాయి)*

కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు. ఇందులో కేటగిరీ "ఎ" లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ "బి" లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ "సి" లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ "డి" లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. అన్ని కేటగిరీలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 కోట్ల 33 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. మొదట మ్యాపింగ్ చేయబడిన కేటగిరి "ఎ" జాబితాను బి.ఎల్.ఓ యాప్ ద్వారా నిర్ధారించ ుకోవాలని, తద్వారా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్ లో నమోదు చేయబడు తుందని తెలిపారు. అనంతరం కేటగిరి సి, కేటగిరి డి లలోని ఓటర్లను కేటగిరి "ఎ" కు మ్యాపింగ్ చేయాలని, ఈ ప్రక్రియను ఎ.ఈ.ఆర్.ఓ ల ఆధ్వర్యంలో బిఎల్ఓ సూపర్ వైజర్లు, బిఎల్ఓ లు బి ఎల్ ఓ యాప్ ద్వారా వచ్చే శనివారం నాటికి పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, బిఎల్ఓ లు, బి ఎల్ ఓ సూపర్ వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మొదట కేటగిరి ఎ ఓటరు జాబితాను బిఎల్ఓ యాప్ ద్వారా నిర్ధారించిన తర్వాత కేటగిరి సి, డి లను కేటగిరి ఎ కు లింక్ చేయడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 50 శాతం మ్యాపింగ్ పూర్తయ్యిందని అన్నారు. ప్రతి రోజూ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షిస్తు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు ధన్వాల్, సిబ్బంది సాత్విక్ జితేందర్ పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిరోధానికి కలిసికట్టుగా కృషి

## - నషా ముక్త్ భారత్ అభియాన్ జిల్లా కమిటీ సమావేశంలో కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి కలిసికట్టుగా కృషి చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం కలెక్టర్ అధ్యక్షతన నషా ముక్త్ భారత్ అభియాన్ జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు, కమిటీ ప్రతినిధులు పాల్గొని, జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై కూలంకషంగా చర్చించారు. వాటి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, మాదకద్రవ్యాల రవాణా, వినియోగం పెను సవాలుగా మారిందని అన్నారు. యువత, విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్న మత్తు పదార్థాలు రవాణా, వినియోగం జరుగకుండా అందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఇది కేవలం



ప్రభుత్వ యంత్రాంగాల బాధ్యత అని భావించ కుండా సమాజంలోని వివిధ వర్గాల వారందరూ మాదకద్రవ్యాల నిరోధానికి తమవంతు తోడ్పా టును అందించాలని పిలుపునిచ్చారు. ఎక్కడైనా మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, వినియోగం, వాటితో ముడిపడిన కార్యకలాపా లను గమనిస్తే సంబంధిత అధికా రులకు సమాచారం అందించాలని కోరారు. టోల్ ఫ్రీ నెంబర్ 14446 కు కాల్ చేసి కూడా సమా చారం తెలుపవచ్చని సూచించారు. సమాజానికి పెను ప్రమాదకరంగా మారిన మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగంతో దుష్పరిణామాలపై యువతకు అవగాహన కల్పించేందుకు విస్తృతస్థాయిలో చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో ప్రహరీ క్లబ్ లను ఏర్పాటు చేయడమే కాకుండా, అవి సమర్థవంతంగా పని చేసేలా చూడాలన్నారు. గర్భిణీలు కల్తీ కల్లు సేవించకుండా క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా నషా ముక్త్ భారత్ అభియాన్ ఐదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సామూహిక ప్రతిజ్ఞ కోసం రూపొందించిన క్యూ.ఆర్ కోడ్ ను లాంచ్ చేసారు. నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా మాస్ ప్రతిజ్ఞ ఆన్లైన్ లో చేయడానికి https://nmba.dosje.gov.in/content/take-a-pledge?typeRe-pledge లింక్ లేదా QR%కోడ్ ద్వారా స్కాన్ చేసి వివరాలు నమోదు చేసి సర్టిఫికెట్ పొందాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ అధికారిణి రసూల్ బీ, జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 'జీవజాతుల్ని రక్షించటం ప్రతిపౌరుని కర్తవ్యం".

## -ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన. -మంచి అడవి ప్రాంతాన్ని సందర్శించిన కాలేజీ, ఫారెస్ట్ బృందాలు

**సూర్య కామారెడ్డి టౌన్**

ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ అటానమస్ కళాశాల బాటని వృక్షశాస్త్రం మరియు ఫారెస్ట్ విభాగము ఆధ్వర్యంలో బీఎస్సీ (బి ఝడ్ సి, బి జెడ్ సి) శనివారం విద్యార్థులకు క్షేత్ర పర్యటన నిర్వహించబడినది. క్షేత్ర పర్యటనలో భాగంగా 85 మంది విద్యార్థులు 6 మంది అధ్యాపకులు మంచిప్ప అడవి ప్రాంతంలో విహరించి అక్కడ ఉన్న జీవవైవిధ్యాన్ని తెలుసుకున్నారు.ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీ రమేష్ మరియు శ్రీధర్ రావు ముబసీర్ ప్రవంతి మరియు వారి బృందం విద్యార్థులకు ఆ ప్రాంతంలో సంచరించే వన్యమృగాలు మరియు వివిధ రకాలైనటువంటి వన్య జాతి మొక్కల గురించి సవివరంగా వివరించారు. కామారెడ్డి ఎఫ్ డి ఓ శ్రీ రామకృష్ణ విద్యార్థులు తెలుపుకున్న విషయాలను తిరిగి పున సమీక్ష నుంచి వారి భవిష్యత్తులో ఫారెస్ట్ విభాగం నందు గల అనేక అవకాశాలను గురించి వివరించారు అందులో నివసించే జీవజాతులను రక్షించటం ప్రతి పౌరుడి కర్తవ్యం అని ప్రతి విద్యార్థి స్థానిక అడవులలో ఉండే వివిధ జీవ జాతులను వాటి జీవన విధానాన్ని గురించి తెలుసుకొని వాటిని సంరక్షించే విధానాలను ఇతరులకు తెలియజేయాలని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి అటవీ ప్రాంతంలో ఉండే అరుదుగా లభించే జీవజాతులు మరియు అంతరించిపోవుటకు సిద్ధంగా ఉన్న జీవజాతులను పరిరక్షించాలని ఎట్టి పరిస్థితులలో



జీవజాతులకు హాని చేయకుండా సంరక్షించే పద్ధతులను అడవి ప్రాంతంలో దగ్గరగా నివసించే గ్రామస్తులకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో వృక్ష శాస్త్ర విభాగం ఫారెస్ట్ విభాగాధిపతి డాక్టర్ దినకర్, సహాయ ఆచార్యులు డాక్టర్ జి శ్రీనివాసరావు, శ్రీమతి శ్రీవల్లి అధ్యాపకులు వెన్నెల,శ్రీ రమణ విద్యార్థి రాజేష్ (ఫారెస్ట్ ఎంఎస్సీ) పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తరలింపు

## - ఎట్టకేలకు మోక్షం లభించింది.

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి సబ్ రిజిస్టర్ కార్యాలయం పాత రాజంపేట నుండి నూతనంగా నిర్మించినటువంటి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోకి మార్చబడును, సోమవారం రోజున నూతన భవనం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ దగ్గరలో ప్రారంభమవుతుందని ప్రజలు వ్యాపారస్తులు గమనించగలరని సబ్ రిజిస్ట్రార్ కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. అందరికీ అందుబాటులోకి వస్తుందని తెలిసి వ్యాపారస్తులు హర్షం వ్యక్తం చేశారు.



# జైతాపూర్‌లో అట్టహాసంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలు

*(మొదటి పేజీ తరువాయి)*

ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసుకున్నారని, మరి 60 ఇళ్లు స్లాబ్ దశలో ఉన్నాయని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తెలిపారు. పేదల సొంతింటి కల సాకారం కావడం తనకు ఎంతో సంతోషం కలిగించిందని హర్షం వెలిబుచ్చారు. కాగా, గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రానికి విద్యుత్ వసతి, మహిళా శక్తి భవనాలకు టాయిలెట్స్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, ఎంపీడీఓ శంకర్ నాయక్, తహసీల్దార్ దత్తాద్రి తదితరులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ గోల్డ్ మెడల్ విజేతలను సన్మానించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

*(మొదటి పేజీ తరువాయి)*

స్థాయిలో కూడా విజేతలుగా నిలవాలి" అని ఆకాంక్షించారు.అలాగే క్రీడా రంగంలో జిల్లాకు మరిన్ని విజయాలు సాధించేలా తగిన సదుపాయాలు కల్పించడానికి జిల్లా యువజన, క్రీడాశాఖ తరపున ఎంత గానో కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా శాఖ అధికారి రంగ వేంకటేశ్వర గౌడ్, అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, సెక్రటరి అనిల్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్ను వసూలు చేపట్టాలి

## - ఎంపిఓ మలహరి

**సూర్య,లింగంపేట్**



ఇంటి పన్ను వసూలు సకాలంలో పూర్తి చేయాలని ఎంపీఓ మలహరి పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు.ఆయన శనివారం లింగంపేట మండలంలోని ఒంటరిపల్లి, కొయ్యగుండు తండా, ముస్తాపూర్ గ్రామాలను సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల పురోగతి,పారిశు ద్ధ్య పనులపై సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని లబ్ధిదారులకు సూచించారు.పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు తెలిపారు.వీరి వెంట పంచాయతీ కార్యదర్శులు సుబ్బారావు,శ్రీనివాస్,అంజి బాబు ఉన్నారు.

# ఆర్కే డిగ్రీ కళాశాలలో కెరియర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**




స్థానిక ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నేడు ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, మైండ్ పవర్ లో వరల్డ్ రికార్డ్ హోల్డర్ అయినటువంటి టి వేణుగోపాల్ రెడ్డిచే విద్యార్థులకు పర్సనాలిటీ, కెరీర్ డెవలప్మెంట్, మెమొరీ మానేజ్మెంట్ పైన అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యక్తిత్వ వికాస నిపుణులు వేణుగోపాల్ రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసం అనేది విద్యార్థి ఎదుగుదలకు ఎంతగానో తోడ్పడుతుందని ప్రతి విద్యార్థి సెల్ఫ్ కాన్ఫిడెన్స్ తో ముందుకు సాగాలని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అవరోధాలు ఎదురైనా ఉన్నతమైన భవిష్యత్తు కోసం ఉన్నతమైన ప్రమాణాలను ఏర్పరుచుకోవాలని ప్రతి సిచువేషన్ లో పాజిటివ్ దృక్పథంతో ముందుకు వెళ్లాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు వరల్డ్ రికార్డ్ హోల్డర్ వేణుగోపాల్ కళాశాల సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి, డీన్ నవీన్ కుమార్ ప్రిన్సిపల్స్ గోవర్ధన్ రెడ్డి గంగాధర్ వైస్ ప్రిన్సిపల్ అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చీకట్లోనే ప్రధాన రహదారి..!

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలోని ప్రధాన రహదారి వెంట ఉన్నటువంటి సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ పూర్తిగా లైట్స్ రాకపోవడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, కొత్త బస్టాండ్ నుండి హైదరాబాద్ రోడ్ ఇటు నిజామాబాదు రోడ్కు, మరియు ప్రధాన కూడలిలో ఉన్నటువంటి లైట్లు ఉన్నాయా? లేవా? ... అధికారులు ఏం చేస్తున్నారు.. పట్టించుకోరా ! ఈ విధంగా పట్టణంలోని చాలా ప్రాంతాలు ఈ విధంగానే ఉన్నాయని వాపోయారు.

సూర్య
www.suryaa.com



# దాన్యం కొనుగోలు చేయడం లేదంటూ రోడ్డెక్కిన అన్నదాత...

## - రైస్ మిల్లులను సీజ్ చేయాలి... రైస్ మిల్ నిర్వాకులపై కేసులు నమోదు చేయాలి

**సూర్య నసురుల్లాబాద్.**

బాన్సువాడ నియోజకవర్గం నస్రుల్లాబాద్ మండలం బొమ్మందేపల్లి గ్రామానికి చెందిన రైతులు రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయడం లేదంటూ శనివారం రోడ్డెక్కారు. బొమ్మనదేవ్ పల్లి చౌరస్తా వద్ద ధర్నా, రాస్తారోకో కార్యక్రమాలు చేపట్టారు.అరుగాలం కష్టాలు, నష్టాలు ఎదుర్కొని పండించిన పంటను కొనుగోలు చేయడానికి రైస్ మిల్లర్లు ముందుకు రావడం లేదని మండిపడ్డారు. సుగుణ రైస్మిల్ యాజమాన్యం అధికారులతో కుమ్మక్కై తమ ధాన్యం కొనుగోలు చేయడం లేదంటూ ఆరోపించారు. ప్రభుత్వం సుగుణ రైస్ మిల్‌కు ధాన్యం కేటాయిస్తే ధాన్యం బాగా లేదంటూ తమ ధాన్యం తీసుకోవడం లేదని, సుగుణ రైస్ మిల్ యజమాని శ్రీధర్ పై కేసులు పెట్టడమే కాకుండా రైస్ మిల్లును సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.



ప్రధాన రహదారిపై మూడు గంటల పాటు రైతులు రాస్తారోకో చేపట్టడంతో ఇరువైపులా మూడు కిలోమీటర్ల వరకు వాహనాలు నిలిచిపోయా యి. సంబంధిత అధికారులు వచ్చి స్పష్టమైన హామీ ఇచ్చేవరకు ఆందోళన విరమించేదిలేదని భీష్మించారు. ఆందోళనలో ఓ అన్నదాత పెట్రోల్ పోసుకొని ఆత్మ హత్యయత్నమునకు పాల్పడుతుండగా తోటి రైతులు అడ్డుకున్నారు.ప్రతి ఏటా సుగుణ రైస్మిల్ యజమాను లు బొమ్మందేపల్లి రైతుల నుంచి వేల క్వింటాళ్ల వరకు దాన్యం కొనుగోలు చేస్తారని, ప్రస్తుతం వర్షాల వల్ల ధాన్యం కొద్దిగా దెబ్బతింటే దాన్యం కొనుగోలు చేయమంటూ కొర్రీలు పెడుతున్నారని, ఆగ్రహం వ్యక్తం చేశారు.బాన్స్వాడ సిఐ తిరుపతయ్య, నసురుల్లాబాద్ ఎస్సై రాఘవేంద్రరావులు రైతులతో మాట్లాడా రు. ధాన్యం కొనుగోలు చేసే విధంగా చూస్తామని సీఐ తిరుపతయ్య హామీ ఇచ్చినప్పటికీ అన్నదాతలు ఆందోళన కొనసాగించారు.నసురుల్లాబాద్ తాసిల్దార్ సువర్ణ రైతులకు ఒప్పించి, సుగుణ రైస్ మిల్,గిరిధర్ రైస్ మిల్ యజమానులు బొమ్మందేవ్ పల్లి రైతుల ధాన్యం కొనుగోలు చేసే విధంగా చూస్తానని హామీ ఇవ్వడంతో రైతులు తమ ఆందోళన విరమించారు.

## అభివృద్ధి కోసమే ఎమ్మెల్యే పోచారం సీఎంను కలిశారు

**సూర్య బాన్సువాడ రూరల్**



తెలంగాణలో ఏ నియోజకవర్గంలో జరగని అభివృద్ధి బాన్సువాడ నియోజకవర్గంలో జరిగిందని, మా నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి వల్లే సాధ్యమైందని పోచారం వర్గీయులు తెలిపారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ బాన్సువాడలో 2009లో ఓడిపోయి ముఖం చాటేశారని, నియోజవర్గానికి వచ్చి పోచారంపై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. 2004లో బాన్సువాడకు వచ్చిన బాజిరెడ్డి నియోజకవర్గాన్ని రాయలసీమగా మార్చారని అన్నారు. ప్రభుత్వం మారి అభివృద్ధి పనుల బిల్లులు నిలిచిపోవడంతో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సీఎంని కలిశారని, ఫలితంగా నిలిచిపోయిన రూ. 100 కోట్ల బిల్లులు మంజూరయ్యాయని గుర్తు చేశారు. ఈ 16 నెలల్లో నియోజకవర్గానికి రోడ్ల అభివృద్ధికి రూ. 150 కోట్ల నిధులు తీసుకువచ్చారని పేర్కొన్నారు. పోచారం కు ఎలాంటి స్వార్థం లేదని, కేవలం నియోజక వర్గ ప్రజల కోసమే పాటుపడతారన్నారు. తిమ్మాపూర్ వెంకటేశ్వర ఆలయ అభివృద్ధి ఎమ్మెల్యే పోచారం వల్లే సాధ్యమైందన్నారు. మా నాయకుడు బీఆర్ఎస్ లోనే ఉన్నారని, అభివృద్ధి కోసం మాత్రమే సీఎం రేవంత్ రెడ్డిని కలిశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సు వాడ సొసైటీ చైర్మన్ ఎర్వల కృష్ణారెడ్డి, గురు వినయ్, ఒడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నార్ల సురేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, ఎజాజ్, ఖాలెక్, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రణాళిక, పౌర సంబంధాల అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన టీఎన్జీవోస్ బృందం

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాకు బదిలీపై వచ్చి జిల్లా ప్రణాళిక అధికారి, జిల్లా పౌర సంబంధాల అధికారులుగా బాధ్యతలు స్వీకరించిన. జి. రఘునందన్, తిరుమలను టీఎన్జీవో స్ కామారెడ్డి జిల్లా శాఖ బృందం శనివారం మర్యాద పూర్వకంగా కలిసింది.ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీఎన్జీవోస్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, సమాజానికి కూడా సేవచేస్తూ సంఘం నిబద్ధతతో పనిచేస్తోందని పేర్కొన్నారు.జిల్లా ప్రణాళిక అధికారి, పౌర సంబంధాల అధికారులు మాట్లాడుతూ, ఉద్యోగుల హక్కుల కోసం కృషి చేసే టీఎన్జీవోస్ సంఘాన్ని అభినందిస్తూ, అందరం కలిసి కట్టుగా పనిచేసి కామారెడ్డిని రాష్ట్రంలోనే ముందు వరుసల్లో నిలపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముల్క నాగరాజు, కోశాధికారి ఎం. దేవరాజు, కేంద్ర సంఘ బాధ్యులు కె. శివకుమార్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, రాజ్యలక్ష్మి, ఎం.సి. పోచయ్య, రాజేశ్వర్, సంయుక్త కార్యదర్శి రాజమణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్. సంతోష్ కుమార్, %జుజ% సభ్యులు సాయినాథ్, దత్తాద్రి, లక్ష్మణ్, అర్బన్ అధ్యక్షులు కె. శ్రీనివాస్ రెడ్డి, అర్బన్ సంయుక్త కార్యదర్శి లక్ష్మి నర్సవ్వ, %జుజ% సభ్యురాలు సురేఖ తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎనిమిది డివిజన్లకు ఇన్‌చార్జిగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి నియామకం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో శనివారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఈ సమావేశంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి గారిని జూబ్లీహిల్స్ పరిధిలోని ఎనిమిది డివిజన్లకు ఇన్‌చార్జిగా నియమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ,జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని విశ్వసిస్తున్నాను. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పిస్తాం. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గారిని అధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తాం. నాకు కేటాయించిన ఎనిమిది డివిజన్లలో ఇంటింటికి తిరిగి పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరుతాను," అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డివిజన్ ఇన్‌చార్జీలు, డివిజన్ అధ్యక్షులు, బూత్ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విజయవంతమైన సైకిల్ ర్యాలీ.

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లాలో శనివారం రోజున ఉదయం 8:30 గంటలకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విజయవంతంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి సైకిల్ ర్యాలీ విజయవంతం చేసి పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ యువకులు పట్టణ ప్రజలు అన్ని సామాజిక వర్గాలకు సంబంధించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ యొక్క సైకిల్ ర్యాలీ పొందుర్తి స్వాగత తోరణం నుండి కామారెడ్డి కళాభారతి వరకు 8%ఎఎ% లు కొనసాగింది.

## హనుమాన్ గుడి పునః నిర్మాణానికి 50,000 రూపాయలు విరాళం....

### - టిపిసిసి జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి.

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి మునిసిపల్ పరిధిలోగల టేక్రియల్ లో శనివారం రోజున టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో టేక్రియాల్ హనుమాన్ గుడి పునః నిర్మాణానికి 50వేల/ రూపాయలు విరాళం అందజశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంక నా సహాసాకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు పేద ప్రజలకు నిరంతరం సేవ చేస్తూనే ఉంటామని తెలిపారు , ఈ కార్యక్రమంలో, తాజా మాజీ కౌన్సిలర్లు, జాదవ్ శంకర్ రావు,ఊరుదొండ వనిత రవి, పంపరి శ్రీనివాస్, జూలూరి సుధాకర్,పిడుగు సాయిబాబా, సలీం,చాట్ల వంశీ, మామిళ్ళ రమేష్,రంగ రమేష్, , మహేష్, దూలం నారాయణ, ఆంజనేయులు,లింగం శివ,పి.కిష్టయ్య,పి శ్రీనివాస్,రవి ,పండు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ది రామేశ్వర ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులో ఉన్న దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ది రామేశ్వర ఆలయంలో కార్తీక మాస తొలి శనివారం సందర్భంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులు సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు కొడకండ్ల రామగిరి శర్మ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలను నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భకులకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దె చంద్రకాంత్ రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యాలయ నిర్వహణ అధికారి శ్రీధర్, ఆలయ అర్చకులు సిద్ధగిరి శర్మ, రాడ్ పంతులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి

### - ఎంఈఓ

**సూర్య- బిక్కనూర్**



విద్యార్థిని విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని, మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి చెప్పారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు రెండో విడత ప్రభుత్వం అందజేసిన పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే పాఠాలను అంకితభావంతో చదువుకొని ఉత్తమ ర్యాంకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు



## విద్యార్థినీ మృతి పట్ల సంతాపం

**సూర్య బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రనికి చెందిన విద్యార్థినీ గడ్డం లక్షిత ను ఈటివలా కుక్క దాడిలో గయ పడింది, గాయంతో ఉన్న విద్యార్థినీ గడ్డం లక్షిత తీవ్ర అనారోగ్యం కావడంతో చికిత్స నిమిత్తం తల్లిదండ్రులు శుక్రవారం ప్రైవేట్ ఆస్పత్రిలో కి తరలించగా శనివారం రోజు ఉదయం హైదరాబాద్ లో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విద్యార్థిని గడ్డం లక్షిత (5 తరగతి, వయసు 10సంవత్సరాలు) బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో చదువుతుంది ఈ సందర్భంగా శనివారం పాఠశాల ఆవరణంలో మృతి చెందిన విద్యార్థిని గడ్డం లక్షిత ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ విద్యార్థిని విద్యార్థులు రెండు నిముషాల మోనం పాటిస్తూ శ్రదంజలి ఘటించారు.

పెంపుడు జంతువులు, విడి కుక్కలు లేదా ఏదైనా జంతువులతో ఆడుకునే తప్పుడు చాలా జాగ్రత ఉండాలి హాని చేయని ఘటనలు కూడా చణంలో ప్రమాదకరంగా మారుతున్నాయి అని దీనిని విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు అప్పటి కప్పుడు గమనించాలని పాఠశాల డైరెక్టర్ విఘ్నేష్, ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్ లు సూచించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల పర్యవేక్షకులు బి రాజేందర్, ఉపాధ్యబృందం పాల్గొన్నారు.

## "సే నోటు డ్రగ్స్ బి సే ఎస్ టు స్పోర్ట్స్ "అనే షార్ట్ ఫిలిం రిలీజ్ చేసిన

### - సీఐ శ్రీధర్ రెడ్డి

**సూర్య బాల్కొండ**



నేటి సమాజంలో డక్స్ వైపు యువత ఎలా బానిసలుగా మారుతున్నారు డ్రగ్స్ మత్తు లో కన్నవారిని కూడా చంపుతున్నారని ఈ మహమ్మారి నుండి యువత బయటకు వచ్చి స్పోర్ట్స్ వైపు అడుగులు వేయాలని ఉద్దేశంతో వేల్పూర్ మండలం పచ్చలా నడ్కుడా గ్రామానికి చెందిన కచ్చకాయల శ్రావణ్ డైరెక్షన్లో నిర్మించిన షార్ట్ ఫిలిం నీ శనివారం సాయంత్రం బాల్కొండ సిఐ కార్యాలయంలో సీఐ శ్రీధర్ రెడ్డి సోషల్ మీడియాలో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాక్టర్స్ రాజు, బాలు,సంజయ్ వినయ్,కెమెరా ప్రణయ్ లు పాల్గొన్నారు.